సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

epaper.manachourasta.com

మన చౌరాస్తా

The Complete News way

సంపుటి : 02 | సంచిక : 123 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | శనివారం | 06.09.2025

గంగమ్మ చెంతకు..

గణనాథుడు

3లో..

జీజీహెచ్‌లో రక్తదాన శిబిరం

జనగామ, మన చౌరాస్తా : టీఎస్ మేసా, హం సాత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం మిలాద్ ఉన్ నబి మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు సందర్భంగా జనగామ ఏరియా హాస్పిటల్ లో రక్తదాన శిబిరం నిర్వహించారు. జనగామ డీసీపీ రాజా మహేంద్ర నాయక్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ఈ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త పుట్టిన రోజు సందర్భంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. రక్తదానం చేయడం వల్ల ఎందరో ప్రాణాలు కాపాడిన వాళ్లం అవుతామని అన్నారు. రక్తదానం శిబిరం నిర్వహిస్తున్న నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. హమ్ సాత్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మహమ్మద్ యాకుబ్ పాషా మాట్లాడుతూ మిలాద్ ఉన్ నబీ సందర్భంగా రక్తదాన శిబిరంలో కుల మతాలకు అతీతంగా పాల్గొని రక్తదానం చేయడం ఆదర్శప్రాయమన్నారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్ మేసా జిల్లా అధ్యక్షుడు అంకుషావలి, తహసీన్ ఇస్మాయిల్, అజారుద్దీన్, మల్లిగారి రాజు, గౌస్ భాయ్, జాంగిర్, హర్షత్ రహమాన్, ఖదీర్ భాయ్ టీచర్, అలీమ్, జాంగిర్, అలిమ్, సయ్యద్ రిజ్వాన్, సాజిద్ భాయ్, ఆసిఫ్ భాయ్ పాల్గొన్నారు.

96వ సారి రక్తదానం చేసిన మల్లిగారి రాజు

మన చౌరాస్తా
The Complete News way
06.09.2025 శనివారం
Mana Chourasta

శభాష్.. బాషా..

జనగామ కలెక్టర్‌కు సీఎం ప్రశంసలు

జనగామ, మన చౌరాస్తా :

జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ప్రశంసలు అందుకున్నారు. ఎన్ఏఎస్‌లో దేశ వ్యాప్తంగా తెలుగు రాష్ట్రాల నుంచి ఒక్క జనగామ జిల్లానే టాప్ 50 లో చోటు సంపాదించుకునేలా దిశా నిర్దేశం చేసినందుకు కలెక్టర్‌ను మెచ్చుకున్నారు. శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా హైదరాబాదులోని శిల్పకళా వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం ఎ.రేవంత్ రెడ్డి చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ , అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ రిజ్వాన్ బాషా మాట్లాడుతూ ఈ అవార్డు రావడం వెనుక ప్రతీ ఉపాధ్యాయుల, విద్యార్థిని విద్యార్థుల కృషి అలాగే వారి తల్లిదండ్రుల ప్రోత్సాహం ఉందని తెలిపారు. ముమ్ముందు విద్యారంగంలో జనగామ జిల్లా మరిన్ని అంశాలలో ఉన్నత స్థానాల్లో నిలబడేలా అందరూ సహకరించాలన్నారు.

యువత స్వయం ఉపాధితో ఎదగాలి

హుస్నాబాద్, మన చౌరాస్తా :

హుస్నాబాద్ పట్టణంలోని మల్లే చెట్టు చౌరస్తా మెయిన్ రోడ్డులో ఏర్పాటు చేసిన పంకి జోన్-2 డ్రెస్సెస్ షాపును శుక్రవారం నాడు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి, మాజీ వైస్ ఎంపిపి గడిపె మల్లేశ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఉద్యోగం రాలేదని, ఉపాధి దొరకలేదని నిరాశ చెందకుండా స్వయంకృషితో వ్యాపారం ప్రారంభించడం యువతకు ఆదర్శం" అన్నారు. పోదిల కుమారస్వామి కుమారుడు శివ ప్రారంభించిన ఈ దుకాణంలో నేటి యువత అవసరాలకు అనుగుణంగా నాణ్యమైన దుస్తులను చౌక ధరలకు అందించడం అభినందనీయమని తెలిపారు. అదే విధంగా శివతో పాటు సహకరించిన బానోత్ చరణ్, వేముగంటి శివాజీ, లావుడ్య శ్రీకాంత్, బోడ చోటు, నద్దునూరి రెవంత్ లను ఆయన శ్లాఘించారు. యువత స్వయం ఉపాధి అవకాశాలు పొందేందుకు ప్రభుత్వాలు బ్యాంకుల ద్వారా ఎలాంటి షరతులు లేకుండా రుణాలు మంజూరు చేయించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులను కోరారు. కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి ఎగ్గోజు సుదర్శన్ చారి, భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గూడ పద్మ, ఎనగందుల రాజమల్లు, జోన్నగడ్డల రాములు తదితరులు పాల్గొన్నారు.

బాలాజీ నగర్‌లో ఘనంగా గణపతి నవరాత్రి వేడుకలు

జనగామ, మన చౌరాస్తా : జనగామ జిల్లా కేంద్రంలోని బాలాజీ నగర్ లో వినాయక మిత్ర బృందం ఆధ్వర్యంలో నెలకొల్పిన మండపం వద్ద గణేష్ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. నవరాత్రులు ప్రత్యేక పూజలు చేసి గణనాథుడిని భక్తిశద్ధలతో ఆరాధించారు. వినాయక నవరాత్రి చివరి రోజులో భాగంగా కాలనీలోని చిన్నారులు గణేష్ మండపం వద్ద, వివిధ వేషాదరణ వేసి అందరినీ అలరించారు. చిన్నారులు వేసిన వేషధారణ అందరిని ఆకట్టుకున్నాయి. తొమ్మిది రోజులు స్వామివారికి వివిధ రకాల పూజలు, ప్రసాదాలు, నైవేద్యాలు సమర్పించారు. చిన్నలకు పెద్దలకు ఆట పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి కమిటీ సభ్యులు బహుమతులు ప్రదానం చేశారు. స్వామి వారి వద్ద ఉట్టి కార్యక్రమం నిర్వహించి గణనాథుడిని గంగమ్మ ఒడికి కాలనీవాసులు సాగనంపారు.

గణపతి ఉత్సవాల ఉద్వాసన

భీమదేవరపల్లి, మన చౌరాస్తా : కొత్తకొండ వీరభద్రుడు సన్నిధిలో గణపతి నవరాత్రి ఉత్సవాల ఉద్వాసన కార్యక్రమం నిర్వహించారు. ప్రముఖ శైవ క్షేత్రం కొత్తకొండ వీరభద్రుడు సన్నిధిలో అణాధిక లక్ష్మీ గణపతిగా వేంచేసి ఉన్న స్వామివారికి తొమ్మిది రోజులు శైవాగమోక్త ప్రకారంగా స్వామికి వివిధ అలంకారాలు గావించి చివరి రోజు స్వామివారి పూర్ణ దర్శనం విశేష అలంకరణలతో ప్రత్యేకంగా అర్చకులు తాడికొండ వినయ్ శర్మ, శివకుమార్ శర్మ, శరత్ చంద్ర, గారి అధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో కార్య నిర్వహణాధికారి పి కిషన్ రావు సిబ్బంది పాల్గొన్నారు.



ఘనంగా గణేష్ నిమజ్జనం

భీమదేవరపల్లి, మన చౌరాస్తా : భీమదేవరపల్లి మండల వ్యాప్తంగా గ్రామ గ్రామాన ఘనంగా గణేష్ నిమజ్జన వేడుకలు జరిగాయి. ముల్కనూర్ లోని ఎస్సీ కాలనీలో మహిళల కోలాటాల నడుమ అధ్యంతం భక్తి పాటలతో ఊరేగింపు కొనసాగింది. ప్రతి మహిళ కోరికలు తీర్చాలని గణనాథుడికి కొబ్బరికాయలు కొడుతూ నిమజ్జన వేడుకల్లో పాల్గొన్నారు. చెరువుల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

కొమురవెల్లి ఈవోను కలిసిన నాయకులు

కొమురవెల్లి, మన చౌరాస్తా : కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవస్థానం ఈవోగా బాధ్యతలు స్వీకరించిన వెంకటేష్ ను శుక్రవారం దేవాలయ మాజీ ధర్మకర్తల మండలి సభ్యుడు కొంగరి గిరిధర్, చింతల పరుశరాములు నాయకులు శివగారి అంజయ్య మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఈవోను శాలువాతో సత్కరించారు.

ఘనంగా వినాయక నిమజ్జనం

కొమురవెల్లి, మన చౌరాస్తా : వినాయక నిమజ్జన కార్యక్రమం కొమురవెల్లి మండల కేంద్రాలతో పాటు వివిధ గ్రామాలలో శుక్రవారం ఘనంగా జరిగాయి. నవరాత్రి ఉత్సవాలలో పూజలు అందుకున్న గణనాథుని చెరువులో నిమజ్జనం చేశారు. అదేవిధంగా కొమురవెల్లి మల్లన్న దేవాలయంలో పూజలు అందుకున్న గణనాధుని స్థానిక చెరువులో నిమజ్జనం చేశారు. భజనలు, డాన్సులు చేస్తూ యువత మహిళలు కోలాటాలాడుతూ భక్తి పారవశ్యం లో మునిగిపోయారు. తమ కుటుంబాలను చల్లగా చూడాలని వచ్చే వినాయక చవితికి మళ్లీ నవరాత్రోత్సవాలు భక్తిశ్రద్ధలతో జరుపుతామని భక్తులు వేడుకున్నారు. అదేవిధంగా స్వామివారి వద్ద పూజలు అందుకున్న లడ్డూలతో పాటు పలు వస్తువులను వేలం పాటలో పోటీపడి భక్తులు దక్కించుకున్నారు. ఈ నిమజ్జన కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.